# సంచలనంగా మారిన

# అజ్ఞాత వ్యక్తి లేఖ




**వరంగల్, –నవభూమి:** వరంగల్‌లో ఓ బాలికపై సీఐ అత్యాచారానికి యత్నించిన ఘటన రాష్ట్రంలో పెనుదుమారాన్ని రేపింది. సీఐ తీరుపట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రక్షించాల్సిన పోలీసులే ఇలా కాటేస్తుంటే ఎలా అంటూ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఓ వైపు సీఐ ఘటన పోలీసులకు కలంకాన్ని అంటగట్టగా.. తాజాగా ఖాకీలను ఉద్దేశిస్తూ ఓ అజ్ఞాత వక్తి రాసిన లేఖ పోలీసు వర్గాలతో పాటు పొలిటికల్ వర్గాల్లోనూ తీవ్ర గుబులును రేపుతోంది. వరంగల్‌లో సీఐ రవికుమార్‌పై ఫోక్సో కేసు నేపథ్యాన్ని ఉటంకిస్తూ రాసిన లేఖ ప్రస్తుతం వైరల్‌గా మారింది. లేఖలో పోలీసులకు సంబంధించి అనేక ముఖ్య విషయాలు బయటపెట్టాడు సదరు వ్యక్తి.దారుణం.. ఏడు నెలల గర్భవతిని హత్య చేసిన ప్రియుడు.. అసలేం జరిగిందంటే..2004 బ్యాచ్‌కు చెందిన పోలీసు అధికారులు ముఠాగా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నారని... ఏకంగా ఓ నిధిని ఏర్పాటు చేసి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా 2004 బ్యాచ్ వాళ్లే లా అండ్ ఆర్డర్ పోస్టింగుల్లో ఉండాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. అందుకోసం తమ నిధి నుంచి ప్రజాప్రతినిధులకు ఎంతైనా చెల్లిస్తారని ఆరోపణలు గుప్పించారు. 10 నుంచి 50 కోట్ల ఆస్తులు కూడబెట్టారంటూ ఆకాశరామన్న ఉత్తరం రాశాడు. ఎనిమిదేళ్లుగా జరిగిన పోస్టింగుల వివరాలు సేకరిస్తే అంతా బయటపడుతుందంటూ అజ్ఞాత వ్యక్తి లేఖలో పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ లేఖ పోలీసు, పొలిటికల్ వర్గాల్లో సంచలనంగా మారింది.కూతురి స్నేహితురాలిపై కన్నేసి కాగా.. వరంగల్‌లో ఇటీవల చోటు చేసుకున్న రెండు ఘటనలు సంచలనంగా మారాయి. మహిళలను, చిన్నారులను రక్షించాల్సిన పోలీసులే వారిపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వరంగల్‌లో మహిళలు, చిన్నారుల పట్ల పోలీసులు అసభ్యంగా ప్రవర్తించిన ఘటనలు సంచలనం రేపాయి. హన్మకొండ జిల్లా ఖాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉండే సీఐ రవికుమార్.. ఓ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆయన నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో కూతురి స్నేహితులిపై కన్నేసిన సీఐ.. బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో సీఐ నుంచి తప్పించుకున్న బాలిక.. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేసింది. ఈ ఘటన ఈనెల 9న జరిగినప్పటికీ బాధితులు ఈనెల 22న ఖాజీపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ రవికుమార్‌పై ఫోక్సో కేసు నమోదు అయ్యింది.తల్లితో సన్నిహిత్యం.. ఆపై కూతురిపై కూడా అలాగే కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఎస్సైగా పనిచేసి తర్వాత సీఐగా పదోన్నతి పొందిన సంపత్ కుమార్‌పై ఇటీవల ఫోక్సో చట్టం కింద కేసు నమోదు అయ్యింది. కేయూలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆయన తన స్టేషన్ పరిధిలో ఓ మహిళతో సన్నిహిత సంబంధాలు నడిపినట్లు సమాచారం. ఈ విషయంపై సదరు మహిళ భర్త వెళ్లి పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా.. సంపత్ కుమార్‌ను ఏఆర్‌కు అటాచ్ చేశారు. ఆపై సీఐగా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు అటు నుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లినా కూడా మహిళతో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో సదరు మహిళ కన్న కూతురిపై కన్నేసిన పోలీసు అధికారి లైంగిక దాడికి యత్నించినట్లు కేయూ పీఎస్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేసింది. దీంతో సీఐ సంపత్ కుమార్‌పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ రెండు ఘటనలు వరంగల్ వ్యాప్తంగా తవ్ర సంచలనం సృష్టించాయి.

## బండి సంజయ్‌పై ఓ రేంజ్‌లో ఫైర్ అయిన కడియం






నవభూమి వరంగల్ అనుబంధం


28 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## కాంగ్రెస్ నేతలే బాంబులు

# పేల్చుకుంటున్నారు

**పాలకుర్తి, –నవభూమి:** కాంగ్రెస్ నాయకులు ఒకరికొకరు బాంబులు పేల్చుకుంటున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు.జనగామ జిల్లా పాలకుర్తిలో శనివారం.. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన లకావత్ శ్రీను కుటుంబ సభ్యులకు సంఘీభావ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేకలతండాలో శ్రీను కుటుంబ సభ్యులను దయాకర్‌రావు, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యే రాజయ్యలు పరామర్శించారు. శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దయాకర్‌రావు మాట్లాడుతూ.. మంత్రి శ్రీనివాసరెడ్డి బాంబులు బాంబులు అంటున్నారు కానీ, మాపై కాదు.. జీవన్‌రెడ్డి, జగ్గారెడ్డి, తీన్మార్ మల్లన్న, నాయిని రాజేందర్‌రెడ్డిలు ఒకరితర్వాత మరొకరు బాంబులు పేల్చుతున్నారని అన్నారు. తమపై ఎలాంటి బాంబులు పడవన్నారు. కాంగ్రెస్ నేతల్లో బాంబుల కలకలంతో రెండేళ్లలోనే కొత్త సర్కారు వస్తుందని, అవసరమైతే ఆర్నెల్లలోనే వస్తుందన్నారు. రేవంత్ సర్కార్ పోలీసులను భయపెడుతోందన్నారు. దిల్లీ చుట్టూ తిరుగుతున్నారే కానీ పాలనపై దృష్టి పెట్టడం లేదన్నారు. శ్రీనుది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అన్నారు. దీనికి కారణమైన వారితోపాటు పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. శ్రీను కుటుంబాన్ని ఆదుకోకపోతే కేసీఆర్, కేటీఆర్‌లు సైతం ఇక్కడికి వచ్చి ఆందోళనలు చేస్తారన్నారు. పాలకుర్తిలో మధుసూదనాచారి మాట్లాడుతూ.. శ్రీను కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. పోలీస్‌స్టేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మారిందన్నారు. ప్రశ్నించేవారిపై కేసులు పెడితే ఊరుకోమన్నారు. శ్రీను కుటుంబానికి అండగా ఉంటామన్నారు. దయాకర్‌రావు చొరవతో ఈ గడ్డ సస్యశ్యామలంగా మారిందన్నారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. భార్యాభర్తల పంచాయతీలో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్‌ది బాంబుల సంస్కృతి అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ.. శ్రీను కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తత అనంతరం భారాస నాయకులు పోలీసులకు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రదర్శనగా వెళ్లగా.. పార్టీ కార్యకర్తలు, తండావాసులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిత్త పరిస్థితి నెలకొంది. భారాస నేతలు డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో మాట్లాడారు. శ్రీను కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఏసీపీలు నర్సయ్య, పార్థసారథి ఉన్నారు.



## యాదవ సంఘం నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కాటారం,అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని శంకరాంపల్లి గ్రామంలో అఖిల భారత యాదవ మహాసభ గ్రామ నూతన కమిటీని ఆదివారం రోజున ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా జాగరి ఓదెలు,అధ్యక్షులుగా జాగరి వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శిగా జాగరి సమ్మయ్య, ఉపాధ్యక్షులుగా పర్శవేని ఓదెలు,గేల్లు రాజు,జాగరీ మహేష్,కోశాధికారిగా మాదరబోయిన కుమారస్వామి,ముఖ్య సలహాదారునిగా జాగరి రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రానున్న రోజుల్లో యాదవ సంఘం మండల,డివిజన్,జిల్లా కమిటీలను పూర్తి స్థాయిలో ఎన్నుకుని యాదవులు అన్ని రంగాల్లో రాణించే విధంగా ముఖ్యంగా లోకల్ బాడీ ఎలక్షన్ లో యాదవులు పోటీ చేసి రాణించే విధంగా నూతన మండల,డివిజన్,జిల్లా కమిటీలు వారిని ప్రోత్సహిస్తూ,అవగాహన కల్పిస్తూ ముందు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్ద మనుషులు,డివిజన్ యాదవ సంఘం హడక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య ,అబ్బినవేని ఐలయ్య,గడవేని దేవేందర్,తొట్ల శ్రీశైలం లతో పాటు సభ్యులు జాగరి ఓదెలు, సమ్మయ్య,శ్రీశైలం,శ్రావణ్,మాధరబోయిన కుమారస్వామి,పర్సవెన శేఖర్,జాగరి బాణయ్య, జాగరి రాజయ్య, రాజభాపు,మహేష్,పర్శవెన రంజిత్,ఓదెలు,దేవేందర్, గిల్లా రాజు,జాగరి ఓదెలు,బుసనవేని నర్సయ్య,గంట దుర్గయ్య, జాగరి శ్రీశైలం తదితులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన

### ఎమ్మెల్యే శ్రీమతి హనుమాండ్ల యశశ్విని ఝూన్సీ రెడ్డి

**రాయపర్తి 27 అక్టోబర్ (నవభూమి):** నేడు మండలంలోని , ప్రమాదవశాత్తు మరణించిన,వివిధ వ్యాధులతో బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ మండలానికి చెందిన వివిధ గ్రామాలోని 32 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు 880000 రూ,, విలువగల ఛేక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి హనుమా%శీ%డ్ల యశశ్విని ఝూన్సీ రెడ్డీ.ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో హమ్యా నాయక్, ఈదులకంటి రవీందర్ రేడ్డి, కృష్ణామాచార్యులు, ఎండి మైముద్,మచ్చ నిలయ్య,కుంట రమేష్,రఫీ,వనజరాణి, కోటేశ్వర్ ,నవీన్ మరియు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులహక్కులసాధనే

# టీయుడబ్ల్యూజే (ఐజేయు)లక్ష్యం



**జనగామ నవభూమి అక్టోబర్ (27)** జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడ బ్ల్యూజే (ఐజేయు)ముందుండి పోరాడుతుం దని జర్నలిస్టుల సంక్షేమం, ఇండ్ల స్థలాలు కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని టియుడబ్ల్యూజే (ఐజేయు) జనగామ జిల్లా కమిటీ సభ్యులు రాసమల్ల రాజు అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో జర్నలిస్టు లకు సంక్షేమ ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వా నికి దరఖాస్తులు చేసుకునే ప్రక్రియప్రారంభం కాగా ఆదివారం రాసమల్ల రాజు మాట్లాడు తూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులసంక్షేమ, హక్కులసాధనలో టియుడబ్ల్యూజేఐజేయు నిరంతరం కృషిచేస్తుందని చెప్పారు.గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్లతో పాటు ఆర్టీ

### జిల్లాకమిటీ సభ్యులు రాసమల్ల రాజు

సీబస్సులో ఉచిత ప్రయాణం తదితర సౌక ర్యాలు టీయూడబ్ల్యూజే(ఐజేయు కృషితోనే సాధ్య మైనట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం పట్ల సాను కూలతగా ఉందని, ఈమేరకు త్వరలోరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆత్మీయసమ్మే ళనం నిర్వహించడం జరుగుతుందని తెలి పారు.ఆసమ్మేళనంలో జర్నలిస్టులకుఇండ్లు, ఇళ్లస్థలాలు కేటాయించడానికి, సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇందు కోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్రఅధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యా చరణచేపట్టడంజరిగిందనిచెప్పారు.సీఎంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి ముందుగా మండల,పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇండ్లస్థలాలు,సంక్షేమ కార్యక్రమాల అమలుకోసం దరఖాస్తులు సమర్పించాలని రాజు కోరుతున్నారు.

## బండి సంజయ్‌పై ఓ రేంజ్‌లో

# ఫైర్ అయిన కడియం

**జనగామ, –నవభూమి:** కేంద్రమంత్రి బండి సంజయ్‌పై (%ఖఅఅశీఅ వీఅఅఅర్‌వతీ ధీఖఅఎఅ ఞఖఅయిఖఎ%) స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి (%మీాా ఖుఎఅఖఎ ాతీఅష్ఠుతీఅ%) ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడతూ.. బండి సంజయ్ కేంద్రమంత్రి అని మరిచిపోయి సిగ్గు లేకుండా నడిరోడ్లపై దాడులు చేస్తున్నారని.. జ్ఞానం ఉందా అంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాల్సింది పోయి రోడ్డు మీద కూర్చోవడం పద్ధతేనా అని నిలదీశారు. తెలంగాణ అభివృద్ధిపై బీఆర్ఎస్‌కు, బీజేపీకి ప్రేమ లేదని.. అధికారం కోసం పోటీపడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చక్కగా పరిపాలిస్తున్నారని అన్న ఎమ్మెల్యే.. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు.ఏడు లక్షల కోట్ల అప్పులలో రాష్ట్రం ఉందన్నారు. వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాలకు మిగులుబాటు లేదని.. సర్దుబాటు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి మనందరం సపోర్టుగా నిలవాలన్నారు. ఆయన ధైర్యంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలు నమ్మితే నష్టపోతామన్నారు. బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఐదేండ్లలో కల్వకుంట్ల కుటుంబం దోపిడి చేసిందని ఆరోపించారు. 2014లో కేసీఆర్ కుటుంబం మొత్తం ఆస్తులు ఎంత.. ఇప్పుడు కేసీఆర్ ఆస్తులు ఎంత.. దమ్ముంటే ప్రజల ముందుకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. హరీష్ రావు నిజాయితీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు సిగ్గుందా అంటూ మండిపడ్డారు. జనగామలో ప్రతాపరెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు.10 ఏళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు, కేటీఆర్‌లు.. బీజేపీ పార్టీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఒకరిపై ఒకరు



పోటీ పడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ముప్పేట దాడులు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు.అసలేం జరిగిందంటే..కాగా.. శనివారం (అక్టోబర్ 19) గ్రూప్–1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. వీరి నిరసనకు బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద బండిసంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి కేంద్రమంత్రిని తరలించారు.

# ముదురుతున్న కానిస్టేబుళ్ల వివాదం

**రంగసాయిపేట:–నవభూమి:** ఒకే పోలీస్ అమలు చేయాలంటూ ఆందోళనకు దిగిన వారిని సస్పెండ్ చేయడం సరికాదంటూ ఆదివారం ఇతర పోలీసులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తాము కూడా ఆందోళన చేశామని తమను కూడా సస్పెండ్ చేయాలన్నారు.లేకుంటే ఎత్తివేయాలని మామునూర్ నాలుగో బెటాలియన్ ప్రధాన గేటు ముందు ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.



## మైబూబ్ పాషా చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన- కార్దురి రత్నాకర్ రెడ్డి



**రాయపర్తి 27 అక్టోబర్ (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన ఎండీ మైబూబ్ పాషా బ్రెయిన్ స్ట్రోక్ తో హన్మకొండ మాక్సికేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్దురి రత్నాకర్ రెడ్డి ఈ కార్యక్రమం లో సునీల్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత




**కాటారం,అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల కాటారం మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన గుంటి రాములు మొబైల్ ఫోన్ గత కొద్ది రోజుల క్రితం పోగొట్టు కోగా కాటారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసాడు. అతను ఇచ్చిన మొబైల్ వివరాల ఆధారంగా సిఇఐఆర్ పోర్టల్ ద్వారా కాటారం పోలీసులు అనతి కాలంలోనే మొబైల్ ఫోన్ వెతికి పట్టుకొని గుంటి రాములుకు ఆదివారం రోజున అప్పగించినట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు.కాటారం పోలీసులు త్వరితగతిన బాధితులకు సేవలు అందించడంలో చూపెడుతున్న చొరవను మండల ప్రజలు, వ్యాపారస్తులు కాటారం పోలీస్ లను అభినందించారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించిన-ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీరెడ్డి

**రాయపర్తి 27 అక్టోబర్ (నవభూమి) :** నేడు రాయపర్తి మండలంలోని సూర్య తండా, మరియు మైలారం గ్రామాలకు చెందిన పంతులు, మహమూద్ పాషా, శ్రీనివాస పినాకిల్ హాస్పిటల్లో మరియు ఏకశిలా హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఈరోజు పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



# కొలువులిచ్చే చదువులు!

**వాజేడు-నవభూమి:** వాజేడు ఐటీఐలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువత ఎదురుచూస్తోంది.నైపుణ్యం ఉంటే తప్ప కొలువులు దక్కే పరిస్థితి లేదు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించే చదువులు అవసరాన్ని నిపుణులు గుర్తించారు. పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో ఆరు అధునాతన సాంకేతిక కోర్సులను అందుబాటులోకి తెచ్చారు. ఈ నూతన కోర్సులతో పరిశ్రమల్లో యువతకు త్వరితగతిన ఉద్యోగావకాశాలు దక్కే అవకాశం ఉందంటున్నారు.సంప్రదాయ విద్యాబోధన అందిస్తున్న ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ)గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం దేశంలో దిగ్గజ కంపెనీ టాటా టెక్నాలజీ లిమిటెడ్ (టీటీఎల్)తో ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 65 ఐటీఐలను అధునాతన సాంకేతిక కేంద్రాలుగా (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ)గా ఉన్నతీకరించేందుకు కార్యాచరణ పనులు చేపట్టారు. ఎంపికచేసిన 25 కళాశాలల్లో ములుగు జిల్లాలోని ఏటూరునాగారం పారిశ్రామిక శిక్షణ సంస్థ ఉంది. తొలివిడతగా ఈ ఏడాది పైలట్ ప్రాజెక్టు కింద ఏటూరునాగారం ఐటీఐలో ఆరు కొత్త కోర్సులను ప్రారంభించేందుకు రంగం సిద్ధమైంది. కావలసిన సామగ్రి చేరుకుంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏటూరునాగారం, భూపాలపల్లి ఐటీఐలు ఈ ఏడాది పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికయ్యాయి. ఈ నెల 30 వరకు ప్రవేశాలు కల్పించనున్నారు. కొత్తగా తీసుకురానున్న ఆరు కొత్త కోర్సులలో 172 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, కాజీపేటతోపాటు వాజేడు ఐటీఐల్లో వచ్చే ఏడాది నుంచి ఈ కోర్సులు ప్రవేశపెట్టనున్నారు. వాజేడు ఐటీఐలో ఏటీసీ నిర్వహణకు భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.భూపాలపల్లి ములుగు జిల్లాలో కలిసిన వాజేడు ఐటిఐలు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఎంపికయ్యాయి. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం, జయశంకర్ జిల్లాలోని భూపాలపల్లి ఐటిఐలలో తొలివిడతలోనే ఈఏడాది ఏటీసీ కొత్తకోర్సులను ప్రారంభించనున్నారు. ఉద్యోగ శిక్షణ, అప్రెంటిస్‌షిప్, ఎంటర్‌ప్రెన్యూర్/ సెల్ఫ్ ప్రొఫెషన్ అవకాశాలు లభిస్తాయి. వీటితోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.వాజేడు ఐటిఐలో నిర్మాణదశలో ఏటీసీ భవనం పనులు టాటా ప్రతినిధులతోనే శిక్షణ ఏటీసీల్లో ప్రవేశపెట్టే కొత్త కోర్సుల్లో టాటా ప్రతినిధులే శిక్షణనిస్తారు. శిక్షణ పూర్తయిన అనంతరం వివిధ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తారు. ములుగు జిల్లా పరిధిలోని యువతకు శనివారం జిల్లా కేంద్రమైన ములుగులోని గిరిజన భవన్‌లో ఎంపిక కార్యక్రమం చేపట్టారు. ఆసక్తి కలిగిన, పదో తరగతి ఉత్తీర్ణులైన యువత మార్కుల జాబితా, టీసీ, కులం, స్థానికత, బోనఫైడ్ ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.110 మంది చేరిక ఏటూరునాగారం: ఏటూరునాగారం ఐటీఐలో ప్రవేశపెట్టిన అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో శనివారం పలువురు విద్యార్థులు చేరారు. మొత్తం ఆరు కోర్సుల్లో కలిపి 172 సీట్లు ఉండగా ఇప్పటివరకు 110 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. ఈ కోర్సుల ప్రత్యేకతపై, పూర్తిచేసిన విద్యార్థుల ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ములుగులోని గిరిజన భవనంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, మహర్షి డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఐటీఐ ప్రిన్సిపల్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధి, శిక్షణ అధికారి తుల రవి, ట్రైనింగ్ అధికారి పి.వెంకటేశ్వర్‌రావు, ఐటీడీఏ నుంచి జేడీఎం కొండలరావు, ఐటీఐ సిబ్బంది ముబీన్ కుమార్, సాధిక్, వాజేడు ఐటీఐ నుంచి ట్రైనింగ్ అధికారి యాదగిరి తదితరులు కోర్సుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉపాధి అవకాశాలు పొందొచ్చు మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొప్పుల మల్లేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కొప్పుల మల్లేశం అన్నారు. శనివారం కళాశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొత్తగా ప్రవేశపెట్టిన 6 కోర్సుల ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని పేర్కొన్నారు. కళాశాల ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంటు సెల్ కన్వీనర్ బి.శిరీష మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు ఈ ఆరు కోర్సులు ఒక వరమన్నారు. ఈ ప్రాంత యువత సద్వినియోగం చేసుకొని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కృషిచేయాలని పేర్కొన్నారు. ఏటూరునాగారం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి, అధ్యాపకుడు వి.మొగిలి, హనుమకొండ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు కవిత, భాస్కర్, రాధిక, సరిత, నాగమణి, విజేత, ఉదయశ్రీ, శంకర్, తేజోలత, శ్రీను, మౌలానా తదితరులు పాల్గొన్నారు.








# ముక్కోటి.. భక్తకోటి

**భద్రాచలం-నవభూమిబ్యూరో:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.ఏ రోజున ఏ వేడుక ఉంటుందో ఇప్పటికే నిర్ణయించారు. 2025 జనవరి నుంచి డిసెంబరు వరకు నిర్వహించే వార్షిక ఉత్సవాల వివరాలను త్వరలో విడుదల చేసే క్యాలెండర్‌లో పేర్కొననున్నారు. 2024లో ఏ విధంగా ఉత్సవ వివరాలతో క్యాలెండర్ రూపొందించారో.. అదే రీతిలో ఆలయ వైదిక పెద్దల సహకారంతో ఈ ఏడాదీ తయారు చేస్తున్నారు. ప్రతిరోజు భద్రాచలంలో ప్రత్యేక పూజలు ఉంటాయి. ఆదివారం అభిషేకం, సోమవారం ముత్తంగి అలంకారం, బుధవారం తిరుమంజనం, శుక్రవారం స్వర్ణ కవచాల అలంకారం, శనివారం బంగారు తులసీ దళార్చన కొనసాగిస్తున్నారు. ఇవి కాకుండా అనుబంధ ఆలయాల్లోను వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో రామాలయంలో నిర్వహించే శ్రీరామ నవమి, ముక్కోటి ఏకాదశి ముఖ్యమైనవిగా భక్తులు భావిస్తుంటారు.రామాలయం ఉత్సవ చిత్రాలతో తయారుచేస్తున్న క్యాలెండర్ ద్వారా ముకోటిపై విశేష ప్రచారం జరగ్ధనుంది. పెద్ద సైజుతో పాటు ప్యాకెట్ క్యాలెండర్లను తయారుచేస్తే బాగుంటుందని భక్తులు సూచిస్తున్నారు. 2025 శ్రీరామ నవమి ముహూర్తం ఖరారైనప్పటికీ అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.ఈ ఏడాది డిసెంబరు చివరి నుంచి 2025, జనవరి 20 వరకు శ్రీ వైకుంఠ ఏకాదశీ ప్రయుక్త అధ్యయనోత్స వాలను నిర్వహించాలని నిర్ణయించారు.

## బిసి ఎంబిసిసంచారజాతుల కులసంఘాలు వినతులను సమర్పించగలరు

### కలెక్టరేట్లోని బిసీ కార్యాలయంలో ఫార్మెట్ దరఖాస్తు పత్రాలను పొందవచ్చు

### బిసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి.రవీందర్

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్(27)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బిసీ కమీషన్ ఉత్తర్వుల మేరకు,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లాలోని బిసీ ఎంబిసి సంచార జాతుల కుల సంఘాలు వారి వారి విశ్లేషణలపై అభ్యర్ధన వినతులు బహిరంగ విచారణ విశ్లేషణపై ఫార్మెట్ కాపి పత్రాల ధరఖాస్తులను సమర్పించగలరని ఈయొక్కఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచు కోగలరని బిసి వెల్ఫేర్ జిల్లాఅధికారి బి.రవీందర్ కోరుతున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫార్మెట్ దరఖాస్తు పత్రాలను జనగామ కలెక్టరేట్ లోని తమ బిసీ కార్యాలయంలో బీసీ సంచరజాతుల కులాల సంఘాలు పొందవచ్చని తెలిపారు జిల్లాలోని బిసీ ఎంబిసి సంచార జాతుల కులాలు హన్మకొండలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నవంబర్2వతేదినజరుగనున్న సమావేశంలో 6సెట్లతో వారి ఫార్మెట్ దరఖా స్తులను సమర్పించగలరని రవీందర్ తెలు పుతున్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అనాధ ఆశ్రమంలో దుప్పట్ల పంపిణీ






**కాటారం,అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి గ్రామానికి చెందిన బీమారపు పద్మ - రాజబాపు దంపతుల మనుమడు అక్షయ్ పుట్టినరోజు సంధర్భంగా గారెపల్లి లోని తిమోతి బాయ్స్ హాస్టల్ (అనాధ ఆశ్రమం) లో ఆదివారం సాయంత్రం 35 మంది విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.మనుమని జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బీమారపు పద్మ - రాజబాపు దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో తిమోతి బాయ్స్ హాస్టల్ ఇంచార్జి ఉదయ్,సిబ్బంది, భీమారపు పద్మ - రాజబాపు,అయించ ప్రవీణ్, అనంతులు రమేష్ బాబు,నర్సిన శ్రీనివాస్,రమేష్, కళికోట శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డీ ఉపాధ్యక్షులుగా రామినేని భూలోకరావు నియామకం



**గరిడేపల్లి-నవభూమి:** గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామానికి చెందిన రామినేని భూలోకరావు కి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక అయినందుకు మర్రిగుంట గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు, బాచుపల్లి కాసాని జ్ఞానేశ్వర్ కబడ్డీ అకాడమిలో ఆదివారం రాష్ట్ర కబడ్డీ ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. ఈ ఎన్నికలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ ఉపాధ్యక్షులుగా రామినేని భూలోకరావు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రములోని కబడ్డీ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా భూలోకరావు ఎన్నిక కావడం పట్ల రంగారెడ్డి జిల్లా పురగిరి క్షత్రియ కమిటీ సభ్యులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారులి

# అభివృద్ధికి అడుగులు

**మహబూబాబాద్‌, -నవభూమి:** మహబూబాబాద్ పట్టణ అభివృద్ధి ప్రాధికార సంస్థ(ముడా) ఏర్పాటుతో జిల్లా అభివృద్ధికి మహర్దశ పట్టనుంది.జిల్లాలోని 18 మండలాల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న కొత్తగూడ, గంగారం, గూడూరు, బయ్యారం, గార్ల మండలాలను మినహాయించి 13 మండలాలతో పట్టణాభివృద్ధి సంస్థ విస్తరించనుంది. ఈ మేరకు ముడాను ఏర్పాటు చేస్తున్నట్లు పురపాలక, పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఈ నెల 15న ఉత్తర్వులు జారీ చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు సికింద్రాబాద్-విజయవాడ రైల్వేమార్గం ఉన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రం విద్య, వైద్య, వ్యాపార, వాణిజ్య, వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో రైస్‌మిల్లులు, జిన్నింగ్ మిల్లులు, ఆయిల్ మిల్లులు, మిర్చి ప్రాసెసింగ్ యూనిట్‌తో పాటు గ్రానైట్ క్వారీ పరిశ్రమలున్నాయి. ప్రభుత్వ వైద్య, ఇంజినీరింగ్ కళాశాలలున్నాయి. ప్రయోజనాలు ఇలా..మహబూబాబాద్‌తోపాటు చుట్టు పక్కన ఉన్న గ్రామాలను నిరంతర పర్యవేక్షణ, సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు పట్టణ అభివృద్ధి ప్రాధికారత సంస్థ ద్వారా సాధ్యమవుతుంది. పట్టణ ప్రాంతాల్లో చట్టబద్ధంగా ప్రణాళికలను అమలు చేస్తూ చట్ట విరుద్ధంగా జరిగే పనులను నియంత్రించేందుకు ఈ సంస్థకు విశేషాధికారాలు ఉంటాయి. అన్ని ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలను సమాంతరంగా కల్పించేందుకు ఈ సంస్థ కృషి చేయనుంది.



సహజవనరులు, ఇతర భూ వినియోగంతో పరిశ్రమల ఏర్పాటు, అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో వివిధ ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు మంజూరవుతాయి. జిల్లా కేంద్రం నుంచి 50 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న ఈ సంస్థ పరిధితో ఆయా ప్రాంతాలు పట్టణీకరణ దిశగా ముందుకు వెళుతాయి. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి. నిర్వహణ కోసం రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు, అనుభవజ్ఞులైన ప్రతినిధితో ప్రత్యేక కమిటీని నియమిస్తారు. ప్రత్యేక కార్యాలయం కూడా ఏర్పాటు కానుంది. తాజాగా జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వైస్‌ఛైర్మన్‌గా, డైరెక్టర్ పురపాలక పరిపాలనాశాఖ, డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జాతీయ రహదారులు జిల్లా కేంద్రం నుంచి 194 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ఎన్‌హెచ్ 365 జాతీయ రహదారి సౌకర్యం అనుసంధానం కలిగి ఉంది. ఆరు జిల్లాలను కలుపుతూ జిల్లా కేంద్రానికి అనుసంధానంగా వివిధ జాతీయ రహదారులు న్నాయి.ఎన్‌హెచ్-365 మల్లంపల్లి, నర్సంపేట మహబూబాబాద్ మీదుగా నకిరేకల్, అర్వపల్లి, తుంగతుర్తి,ఎన్‌హెచ్-563 జగిత్యాల, కరీంనగర్, వరంగల్ తొర్రూరు మీదుగా ఖమ్మం.ఎన్‌హెచ్-930పి హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ మీదుగా భద్రాద్రికొత్తగూడెం. ఎన్‌హెచ్ 163జి నాగపూర్ మహబూబాబాద్, ఖమ్మం కలుపుతూ విజయవాడ వరకు జాతీయరహదారులు ఉన్నాయి

# ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు

**జనగామ -నవభూమి:** జిల్లాలో ఓటరు జాబితా సవరణ 2024-25కు సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) కార్యక్రమం కింద ఎలక్టోరల్ రోల్‌లో పేర్ల నమోదు, ప్రస్తుత వివరాలను సరిదిద్దడం, మరణించిన కుటుంబ సభ్యుల పేర్లను తొలగించడం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్లు పూర్తయిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటుహక్కు నమోదు చేసుకోవాలని కోరారు.నిర్వహణ షెడ్యూల్ ఇలా ! నవంబరు 1న అన్ని ఇంజినీరింగ్, డిగ్రీ, మెడికల్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల్లో ఓటరు నమోదు కార్యక్రమాలు, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ నిర్వహణ ఉంటుందని, దీనికి సమన్వయ అధికారులుగా డీఈవో, డీఐఈవో, అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈఆర్వో, ఏఈఆర్వోలు ఉంటారని తెలిపారు.2వ తేదీన జిల్లా యువజన క్రీడల అధికారి, జిల్లా ఉపాధి అధికారి క్షేత్రస్థాయిలో యువత కోసం ఓటరు నమోదు శిబిరాలను నిర్వహిస్తారు.7న గిరిజన గ్రామాల్లో ఓటరు నమోదు శిబిరాలు ఏర్పాటు చేస్తారు. దీనికి జిల్లా గిరిజన సంక్షేమాధికారి, ఈఆర్వో, ఏఈఆర్వో సమన్వయ అధికారులుగా వ్యవహరిస్తారు.8న డీఆర్డీవో అదనపు పీడీ, మెప్మా పీడీ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా మొదటిసారిగా ఓటరుగా నమోదు, వివాహిత మహిళలను ఓటర్లుగా నమోదు చేయించి, ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తారు. ఇదే రోజు మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారి, డీఆర్డీవో అదనపు పీడీ, మెప్మా పీడీ, ఈఆర్వో, ఏఈఆర్వోల ఆధ్వర్యంలో మండల, జిల్లా, అసెంబ్లీ స్థాయిలో రంగోలి, మెహందీ పోటీలతో అవగాహన కల్పిస్తారు.12న డీఈవో, డీఐఈవోల ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లను ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఓటర్లుగా మారే విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తారు.19న ఈఆర్వో, ఏఈఆర్వోల ఆధ్వర్యంలో చునవ్ పాఠశాల, క్షేత్రస్థాయి అధికారుల ప్రచారం, ఎలక్టోరల్ పద్ధతిపై ఓటర్లకు అవగాహన.26న డీసీపీ, మున్సిపల్ కమిషనర్, జిల్లా సంక్షేమ అధికారి, డీఆర్డీవో, అదనపు పీడీ, మెప్మా పీడీ, ఈఆర్వో, ఏఈఆర్వో, ఎన్జీవో అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ర్యాలీ, 2కె రన్, మానవహారం తదితర కార్యక్రమాలతో అవగాహన కల్పిస్తారు. స్వీప్ కార్యక్రమాలను విజయవంతం చేసి ఓటరు నమోదులో, ఓటింగ్‌శాతం పెంపులో రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.హామీల అమలులో ప్రభుత్వం విఫలం సమావేశంలో మాట్లాడుతున్న కనకారెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో కనకారెడ్డి మాట్లాడారు. పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమన్నారు. ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. సమావేశంలో నాయకులు మీట్యానాయక్, సాంబరాజు యాదగిరి, బోడ నరేందర్, ఉపేందర్, రాములు, రాజు, బాలరాజు, శ్రీరాములు, దుర్గాప్రసాద్, ఆనందం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో జనగామ విద్యార్థులకు బంగారు పథకాలు

## కరాటే మాస్టర్ ఓరుగంటి.సంతోష్ కుమార్



**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్(27)** హనుమకొండ జిల్లాలోని కాజీపేట పద్మశాలి భవన్లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జనగామ జిల్లా కేంద్రానికి చెందినవిక్టరీ షోటాఖాన్అకాడమీవిద్యా ర్థులు అత్యుత్తమ ప్రతిభకనబరిచి పలుపథ కాలు కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ తెలిపారు. అండ ర్,12సంవత్సరాల పర్పుల్ బెల్ట్ విభాగంలో అక్షిత్ మణివర్ధన్ బంగారు పథకం, ఆరంజ్ బెల్ట్ విభాగంలో సామ్యూల్ జాన్,జెస్సిక బంగారుపథకాలు,దీక్షిత,రజతపథకం,లోహిత్ కాంస్యపథకం గెలుపొందారని తెలిపారు. అండర్ 8 సంవత్సరాల విభాగంలో శ్రీరాం సాయి నిధి,వర్షిణి బంగారుపథకాలు సాధిం చగా అవంతిక,కృత్విక్ లు రజత పథకాలు సాధించారన్నారు.పథకాలుసాధించినవిద్యా ర్థులను విక్టరీ షోటోఖాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు నర్మద, విజయ్, మాస్టర్లు సంతోష్ కుమార్,నాగ మహేష్, రామ్మోహన్, చంటి,పాపారావు, ధనరాజ్, రచ్చ శీను,అన్వర్ తదితరులు అభినందిం చారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ

**కాటారం,అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని కాటారం సీఐ నాగార్జున రావు అన్నారు.ఆదివారం మండలంలోని గంగారం ఎక్స్ రోడ్ వద్ద ప్రధాన వీధులు,చౌరస్తా లలో కాటారం ఎస్ఐ అభినవ్ తో కలిసి నాలుగు సీసీ కెమెరా లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ,శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చుని,దొంగతనాలను నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు,దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగ పడుతుందన్నారు.గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన గ్రామస్థులను,పోలీస్ సిబ్బందిని పలువురు అభినందించారు.






# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం ఏర్పాటు



**రాయపర్తి 27 అక్టోబర్ (నవభూమి):** నేడు రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుఎనుగందుల శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలమును మరియు గుర్తింపు కార్డులను , పెన్షన్, ఉచిత బస్సు మరియు ట్రైన్ పాస్ ఇవ్వాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నాగండ్ల భాస్కర్ వెంకటేశ్వర్లు చిన్నాల యాకయ్య ,నంద్యాల రామ్మోహన్ ఆచారి ,ఎం లక్ష్మణ్ ,కొయ్యాడ సుబ్బారావు ,రాజిరెడ్డి, శ్రీను నాయక్ ,శ్యామ్ రావు ,ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల.యశశ్విని రెడ్డి



**నవభూమి జనగామ ప్రతినిధి అక్టోబర్(27)** హన్మకొండలోని మడికొండ సత్యసాయికన్వె న్షన్ హాల్లో తొర్రూరుపిఏసిఎస్ చైర్మన్ డిసిసి బి డైరెక్టర్ కాకిరాలహరిప్రసాద్ కుమార్తె దుర్గ భవాని దిలీప్ కుమార్ల వివాహ మహోత్స వంలో పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యు రాలు మామీడాల.యశశ్విని రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శు భా కాంక్షలుతెలిపారు.ఈకార్యక్రమంలో కొడక%శీ% డ్లవ్యవసాయమార్కెట్ మాజీచైర్మన్ ఎర్రబె ల్లి.రాఘవరావు,పాలకుర్తిమాజీఎంపీపీలు,గడ్డం. యాకసోమయ్య,కారుపోతుల.శ్రీనివాస్ గౌడ్,పాలకుర్తి గ్రామమాజీ సర్పంచ్లు కమ్మ గాని.ఆంజనేయులు,వీరమనేని యాకాంత రావు,శాతపురం గ్రామమాజిసర్పంచ్ పసు లాది.వెంకటేష్,కాంగ్రెస్నాయకులుమొగుళ్ళ. కుమార్గౌడ్,లోనే.శీను,జలగం.కుమార్, బైరు.భార్గవ్,మాజి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు

# రాజకీయ ఒత్తిళ్లు.. బదిలీల పర్వం

**కార్పొరేషన్, –నవభూమి:** విధుల్లో చేరిన నాలుగు నెలలకే అదనపు కమిషనర్ సీహెచ్.రాజేందర్రెడ్డి బదిలీ అయ్యారు.వర్ధన్నపేట పురపాలక సంస్థ కమిషనర్ ఈ.జోనాను అదనపు కమిషనర్గా నియమించారు. 'వరంగల్లో పని చేయలేను, నన్ను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని' అదనపు కమిషనర్ రాజేందర్రెడ్డి రాష్ట్ర పురపాలకశాఖ అధికారులకు అర్జీ పెట్టుకోవడంతో స్థానచలనం కలిగినట్లు తెలిసింది. కొన్ని నెలలుగా బల్దియా పరిపాలనాపరమైన వ్యవహారాల్లో రాజకీయ ఒత్తిళ్లు తీవ్రతరమయ్యాయనే విమర్శలున్నాయి. మరో ఇద్దరు, ముగ్గురు అధికారులు సైతం బదిలీ ప్రయత్నాల్లో ఉన్నారని సమాచారం. సిటీప్లానర్ శైలజ అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారు. ఆమె స్థానంలో కొత్త సిటీప్లానర్ను నియమించాలని రాష్ట్ర టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్(డీటీసీపీ)ని పాలకవర్గం పెద్దలు కోరారు. అయితే వరంగల్కు వచ్చే టౌన్ప్లానింగ్ అధికారులు అయిష్టత చూపుతున్నారని తెలిసింది.

# కమిషనరేట్లో పోలీసులపై కరపత్రం కలకలం

**వరంగల–నవభూమి:** వరంగల్ పోలీసు కమిషనరేట్లో చోటుచేసుకుంటున్న రోజుకో ఘటన ఆ శాఖను కలవర పెడుతోంది. శనివారం కమిషనరేట్ పరిసర ప్రాంతాలల్లో 2004 బ్యాచ్కు చెందిన పోలీసు అధికారులపై రాసిన కరపత్రం ఒకటి కలకలం రేపింది.ఇటీవల సీఐ రవికుమార్పై కాజీపేట ఠాణాలో బాలికపై అత్యాచారం యత్నం, పోక్సో కేసు నమోదు కావడంతో దాన్ని ప్రస్తావిస్తూ.. ఆబ్యాచ్కు చెందిన పోలీసు అధికారులపై గుర్తు తెలియని వ్యక్తులు కరపత్రం ముద్రించి వెదజల్లారు. అందులో రవికుమార్కు సంబంధించిన అనేక ఘటనలు పొందుపరిచారు. ఆయనతోపాటు 2004కు బ్యాచ్కు చెందిన సుమారు వందమంది అధికారులు సిండికేట్గా ఏర్పాటై నిధులు సమీకరించి, రాజకీయ నాయకులకు అడిగినంత డబ్బిచ్చి కావాల్సిన ఠాణాల్లో పోస్టింగ్లు పొందుతున్నారని ముద్రించారు.అలా పోస్టింగ్లోకి వచ్చాక అవినీతి, అక్రమాలకు పాల్పడిన సొమ్ములో కొంతమొత్తాన్ని సిండికేట్లో జమ చేస్తున్నారని, ఎవరికైనా పోస్టింగ్ ఇప్పించే సమయంలో ఆ డబ్బు వినియోగిస్తున్నారని అందులో ఆరోపించారు. అధికారంలో ఏపార్టీ ఉన్నా ఠాణాల్లో వారే ఎస్హెచ్ఓలుగా చలామణి అవుతూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని కరపత్రంలో ముద్రించారు. అవినీతి నిరోధక శాఖ, నిఘా విభాగం అధికారులతో విచారణ చేయిస్తే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. పోలీసు అధికారులపై బహిరంగంగా కరపత్రాల ముద్రణతో ఉన్నతాధికారులు కంగుతిన్నారు. నిఘా విభాగం రంగంలోకి దిగి, దీనిపై ఆరా తీస్తున్నారు. కరపత్రం ఎక్కడ ముద్రించారు, దీనిలో ఎవరి ప్రమేయం ఉంది, ఎక్కడెక్కడ పంపిణీ చేశారు, వాట్సప్ గ్రూప్లో ఎవరు పోస్టు చేశారో వివరాలు సేకరించి, పోలీసు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం.

# హెూరాహెూరీగా పాఠశాలల క్రీడా సమాఖ్య పోటీలు

**వరంగల్ –నవభూమి:** హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి అండర్-19 పాఠశాలల క్రీడా సమాఖ్య పోటీలు హెూరాహెూరీగా జరుగుతున్నాయి.శనివారం జూడో, హ్యాండ్బాల్, బ్యాడ్మింటన్, ఉషు, టెన్నికాయిట్, సాఫ్ట్టెన్నిస్, సెపక్తక్రా, హాకీ, ఖోఖో, అథ్లెటిక్స్ తదితర క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. ముఖ్య అతిథిగా వరంగల్ సాంకేతిక విద్యా సంస్థ(నిట్) వ్యాయామ విద్యా ఆచార్యులు రవికుమార్ హాజరై ఖోఖో, పరుగు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల, జూనియర్ కళాశాల స్థాయిల్లో ప్రతి విద్యార్థి క్రీడల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి, పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి అశోక్కుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 29న షూటింగ్, స్కేటింగ్, బేస్బాల్, టేబుల్ టెన్నిస్, యోగ, స్క్వాష్, పవర్లిఫ్టింగ్ తదితర క్రీడాంశాలు జేఎన్ స్టేడియంలో, స్కేటింగ్ హనుమకొండ బాలల ఉద్యానవనంలో, ఖురష్ కాశీబుగ్గలోని ఓసిటీ స్టేడియంలో, సైక్లింగ్ దేశాయిపేట సమీపంలోని లక్ష్మి మెగా టౌన్షిప్లో ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘం కార్యదర్శి శ్యాంప్రసాద్, హనుమకొండ అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి సారంగపాణి, కోచ్లు రమేశ్, శంకర్, విష్ణువర్ధన్, జీవన్, ప్రశాంత్, అఫ్జల్, లింగమూర్తి, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

